# ఖర్మం — ధర్మం — న్యాయం

రచన డి.శ్రీనివాసరావు

అర్ధ రాత్రి నిన్న రాత్రి నిశ రాత్రి. గత రాత్రి నే గాంచిన దృశ్యం నా దృష్టిపథం లోంచి తొలగిపోలేదు. హృదయంలో కదుల్తూనేవుంది. చంద్రుడు లేని గడచిన రాత్రి నక్షత్రాలను త్రోసి రాజనే దట్టమైన మేఘాలకు తావిచ్చింది. తళక్ తళక్ మని వురిమే మెఱుపుల కాంతకి. కళ్లు జిగేల్ మంటున్నాయి. ఒక మెఱుపు కారు చీకటిని పటాపంచలు చేసింది.

కొబ్బరితోట. తోటలోని చిన్న కుటీరం.

చీకటిని చీల్చుకుంటూ నా చూపు పరుగెత్తింది. మరొక మెఱుపు సాయంవచ్చింది.

ఆ కుటీరంలో నలుగురు వ్యక్తులు. మొగుడు, యిద్దరు పిల్లలు. జీర్ణించిన గుడ్డలు. చిక్కిన చేతులు వంటిని కప్పుతున్నాయి.

దంపతులు దీన వదనాలతో బిడ్డల్ని తిలకిస్తున్నారు. శూన్యంతో నిండిన మూతల్లేని దాకలు వరిగి సానుభూతిని చూపిస్తున్నాయి.

మెఱుపు. తీసుకునే తృటివిరామానికి, నా ఆత్రుత ఆగలేకపోతోంది.

కాలే వారికడుపులు, కాలవిలంబనానికి తాళలేకపోతున్నాయి. వారి ఆకలి మంటలను జూచి హడలిపోయి పారిపోయింది నిద్రాదేవత. "అమ్మా ఆకలే" అనే పసిపాపల దీనస్వరాలు ప్రశాంత వాతావరణంలో, ప్రతిధ్వనించాయి. కడుపుమంటచే ఎండిన ఆ తల్లితండ్రుల హృదయాలు కరిగాయి. కన్నీరు కారింది. నిశ్శబ్ద నిశీధిలో బయలు వెడలిన వారిఘోషలు ప్రపంచవ్యాప్తి బొందుతాయేమోనని ప్రళయ వేగంతో వచ్చిపడ్డాడు వాయువు. మేఘాలు గర్జించాయి, హోరున కురిసింది వర్షం. ఆ కుటీరంలో కురిసే వర్షానికి, తడిసేవారి శరీరాలు, మెరిసే మెఱుపుల్లో మెదుల్తున్నాయి.

అతడు తోటమాలి. తను వేసాడు మొక్కల్ని. పెంచిందతను. పెద్దవయాయి కొబ్బరిచెట్లు. కాపలా కాస్తూ వుంటాడు. కాయల్ని కాస్తున్నాయి. అతని సంరక్షణే తోటని అభివృద్ధి పరచింది. కోడికూసింది మొదలు మాటుమణిగిందాకా చెమటోడుస్తాడు, తోటమాలి. ప్రొద్దుటోసారి, సాయంత్రం ఓసారి కారుమీద షికారు వస్తాడు తోటలోకి అతని యజమాని. సాలీనా పదివేలరూపాయలు రాబడి తోటమీద తీస్తాడు.

తోటమాలి జీతం నెలకి పదిహేను. "ఆయన మంచివాడు కాబట్టే పదిహేను రూపాయిలు యిస్తున్నాడు" అనిసంతోషిస్తాడు నిర్భాగ్యుడు తోటమాలి. "ధర్మదాతని" అనుకుంటాడు ఆగర్భ శ్రీమంతుడు. తోటయజమాని, తన దౌర్భాగ్యస్థితికి కర్మని నిందించుకుంటాడు, ఆ కష్టజీవి. తన భాగ్యానికి పూర్వ జన్మసుకృతం కారణం అని, అదిదైవ నిర్ణీతమని సమాధానికి వొస్తాడు ఆ అతి సుకుమారుడు.

అతను కష్టపడి పనిచేయాలి. అతని విధి అది. లేకపోతే గత్యంతరంలేదు. పదిహేను రూపాయిల తోనే పెళ్లాం బిడ్డలతో జీవితం గడపాలి. అది అతని కర్మ. ఆయన ఆగర్భశ్రీమంతుడు. కష్టపడ నవసరం లేదు. కష్టపడ కూడదు! సుఖమయ జీవితం కోసమే పుట్టాడు. సమస్తసౌభాగ్యాలతో తులదూగడానికే జీవిస్తున్నాడు ఆయన దశ అది.

కూటికి, గుడ్డకి తిప్పలు పడుతూ, ఆ శ్రమజీవి బతకాలి. అది అతని కర్మం. అతడు కర్మని అనుసరించడం ధర్మం. కర్మని కాదంటూ, ధర్మాన్ని ధిక్కరిస్తూ శ్రమకి తగిన ఫలితాన్ని కోరితే శిక్షార్హుడవుతాడు. అది న్యాయం (లా)!

ఈ దీపావళి పండుగ ఆనందదినమైన యీ దినమున తమ అందరికీ మా సంపూర్ణ నమస్కారము
మధుర బట్టల రకముల ఖరీదుకు
మధుర. మహాలు 3-వవీధి, శ్రీ జైనారాయణ్ కంపెనీలో
(స్వంతదార్లు:—ఆర్. జి. ఎల్. మాధవయ్యర్, ఆర్. యం. గోపాలాచారి, ఆర్. యం. రంగాచారి)
గ్యారంటీరంగుల అందమైన రకం రకాలవారి కళ కాంతిగల

కలరు
నూలు చీరలు
వెండి జల్తారు
పంచలు
ఖండువాలు
తలగుడ్డలు

టోకు అమ్మకం
౪౧ ఏండ్ల
ఆంధ్ర సర్వీస్‌దార్లు

టాక్కర్
టవల్సుమఫ్లర్సు
టేబిల్ క్లాత్సు
బెడ్ షీట్లు

**SRI JAINARAYAN COMPANY,**
**Hand-loom Cloth Merchants, 5, Mahal 3rd. St., MADURA.** (S. I. R.)
**(*Partners*:—R. G. L. Madhava Iyer, R. M. Gopalachari, R. M. Rangachari)**